Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 92 పేజీలు 8 వెల : 5 బుధవారం 01 అక్టోబర్ 2025


విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9
Contact : 94401 40418, 63038 17489



గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం



కల్తీ మద్యంపై వైకాపా దుష్ప్రచారం

గట్టిగా తిప్పికొట్టాలని మంత్రులకు బాబు ఆదేశం

## కల్తీ మద్యంపై వైకాపా
# దుష్ప్రచారం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం వ్యవహారం కలకలం రేపింది.. అయితే, రాష్ట్రంలో నకిలీ మద్యానికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.. పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు.. రాష్ట్రం అంతా కల్తీ మద్యం అంటూ ప్రజలను భయపెడుతున్నారు.. ఈ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.. అయితే, రాష్ట్రంలో మద్యం మరణాలపై విచారణ చేయాలని ఆదేశించారు.. ఇక, రాజకీయ కుట్రలతో కల్తీ మద్యం అంటూ.. మద్యం మరణాలు అంటూ తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, రాష్ట్రంలో కల్తీ మద్యం వ్యవహారం కలకలం రేపగా.. కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నేతలకు భారీ షాక్ తగిలింది.. జయచంద్రా రెడ్డి, సురేశ్ నాయుడులను టీడీపీ నుంచి సస్పెండ్ చేసిన విషయం విదితమే.. ఇక, అన్నమయ్య జిల్లా మొలకల చెరువు నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలకు గతంలోనే సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని.. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని సీఎం తేల్చి చెప్పారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే నకిలీ మద్యం విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు..

# జగన్ పర్యటనకు ఇన్ని ఆంక్షలా

**18 కండిషన్లు పెట్టారన్న మాజీమంత్రి అమర్‌నాథ్**



విశాఖపట్నం:మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన పోలీసులు ఇచ్చిన కొత్త రూట్‌ను తాము అంగీకరిస్తున్నామని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పర్యటనకు అనుమతి ఇస్తూనే 18 కండిషన్లు పెట్టారన్నారు. పోలీసులు ఇన్ని నిబంధనలు పెట్టడం సమంజసం కాదని... పునఃసమీక్షించుకోవాలని కోరుతున్నామని మాజీ మంత్రి తెలిపారు. గురువారం జగన్ పర్యటన ఎయిర్ పోర్టు నుంచి ఎన్ఏడి కొత్త రోడ్డు, గోపాల పట్నం, వేపగుంట, అనకాపల్లి మీదగా ప్రయాణిస్తారని... నర్సీపట్నం మెడికల్ కళాశాలకు వెళ్తారని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు తమ బాధను చెప్పుకోవడానికి ఎయిర్ పోర్టుకు కానీ మార్గం మధ్యలో ఎక్కడికైనా రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. పోలీసుల రూట్ మార్చినంత మాత్రాన వైసీపీ తన మాటను మార్చదని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని.. తమ స్టాండ్ మారలేదని గుడివాడ అమర్‌నాథ్ తేల్చిచెప్పారు. ప్రజా ఉద్యమంలో భాగంగానే నర్సీపట్నం మెడికల్ కళాశాలకు జగన్ వస్తున్నారని మాజీ మంత్రి విడదల రజనీ తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలన్నది జగన్ ఆలోచన అని అందుకే 17 కళాశాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో 5 కళాశాలలను ఆల్రెడీ ప్రారంభించామన్నారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించి 2023 సంవత్సంలో జీఓ నెంబర్ 39 ఇచ్చామని గుర్తుచేశారు.ఈ మెడికల్ కాలేజీని 500 కోట్లతో నిర్మించ నున్నామని జీవో ఇచ్చాం.. ఈ జోవోను చూసి అయినా కూటమి నేతలు మాట్లాడాలి కదా అని ప్రశ్నించారు.

# పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

## బాధితులకు అండగా ఉంటామని ప్రకటన



అమరావతి: కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.





2లో..

- తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ వాయిదా
- బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు
- విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు
- సమగ్ర కులగణన..బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు
- జీవోను కొట్టేయాలని పటిషనర్ తరపు లాయర్ వాదన
- తిరస్కరించిన ధర్మాసనం...ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న
- గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు..అసెంబ్లీ తీర్మానాలపై ఆరా

ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిపై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది.



2లో..

# జూబ్లీహిల్ ఎన్నికల్లె కలసికట్టుగా కృషి

- పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం
- ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి
- పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు.



2లో..

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

- ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

- పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు.



2లో..

# స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ



న్యూఢిల్లీ: దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్ధం అవుతున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. హాలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్ గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు.ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు.

# వరుస లాభాలకు బ్రేక్


## నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు



న్యూఢిల్లీ: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి నష్టాలతో ముగిసాయి. దీంతో సూచీల నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడినది. క్యూ2 ఫలితాల సీజన్ త్వరలో ప్రారంభం కానుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మదుపరు అప్రమత్తత పాటించారు. ఐటీ, కన్జూమర్ డ్యూరబుల్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఉదయం 81,899.51 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే మళ్లీ లాభాల్లోకి వచ్చింది. ఈ క్రమంలోనే 82,257.74 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇలా రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. చివరికి 153.09 పాయింట్ల నష్టంతో 81,773.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 62.15 పాయింట్ల నష్టంతో 25,046.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4043.76 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# మా ఓపికను పరీక్షించవద్దు

## పిటిషన్లపై హైకోర్టు అసహనం



హైదరాబాద్: పిటిషనర్లను ఉద్దేశించి తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇదే చివరి విచారణ కాదని.. అన్ని అంశాలనూ ప్రస్తావించొద్దని సూచించింది. తమ ఓపికను పరీక్షించకండంటూ పిటిషనర్లను ఉద్దేశించి సున్నితంగా హెచ్చరించింది. గంటలకొద్దీ ఒకే అంశం ప్రస్తావించి, తమ సమయాన్ని వృథా చేయొద్దని చెప్పింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు. జీఓ పై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పిటిషనర్ లాయర్లు ఇప్పటికే గంటలు వాదనలు వినిపిస్తే.. మాకు అవకాశం వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఫోర్జరీ అనుకుంటున్నారా.. వాస్తవాలు తెలియకుండా పిటిషనర్లు ఎలా మాట్లాడుతారని అన్నారు.

అంగాలలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో బుధవారం కీలక విచారణ సాగింది. బీసీల్లో వర్గాల వారీగా రిజర్వేషన్ల కేటాయింపు జరగలేదని పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో, విచారణ వాడివేడిగా కొనసాగింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున లాయర్ సుదర్శన్ వాదనలు వినిపించారు. అయితే, నిరంతరం అదే అంశాలను పునరావృతం చేస్తూ కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని హైకోర్టు హెచ్చరించింది. ఇది చివరి విచారణ కాదు. అన్ని అంశాలను ఒకేసారి ప్రస్తావించవద్దు. మా ఓపికను పరీక్షించకండని కోర్టు స్పష్టం చేసింది.

# బంగారం ధరల దూకుడు

## రోజురోజుకు సరికొత్త రికార్డు తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక



**హైదరాబాద్:** ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. పండగ సీజన్‌లో వ్యాపారాలు తగ్గడంతో ఆభరణ వ్యాపారులు సైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టులో విచారణ వాయిదా




హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్తానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బు÷–టటెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరఫు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జానాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజాసంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు.

శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలలపాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన సభలు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా? ఆర్టికల్ 200ను గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారు. వారు నిర్ణయం తీసుకోకపోవడంతో వ్యవస్థ స్తంభించిపోతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. వారి చర్యల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోతున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల పక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులున్నాయని అభిషేక్ సింగ్ వాదించారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదు. సమగ్ర అధ్యయనం తర్వాతే బీసీ బిల్లు చేశారు, జీవో తెచ్చారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబరు 9పై నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి వాదనలు సమర్పిస్తాం అని సింఘ్వీ కోర్టు దృష్టికి తెచ్చారు.

# అమెరికా వెళ్లేందుకు జంకు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విద్యార్థి వీసాలపై విధించిన కఠిన ఆంక్షలతో.. వీసాల తగ్గుదలలో భారతీయ విద్యార్థులే అగ్రస్థానంలో ఉన్నట్లు నివేదిక తెలిపింది. బెదిరింపు విధానాలు, ఆంక్షల మధ్య అమెరికా వెళ్లేందుకు భారీతీయ విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఈయేడు అమెరికా వెళ్లాలనుకున్న వారు తగ్గారు. ఆగస్టులో అమెరికా సుమారు ఐదోవంతు తక్కువ విద్యార్థి వీసాలు జారీ చేసిందని, దీంతో భారతీయ విద్యార్థుల సంఖ్య పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేన్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. అమెరికా యూనివర్శిటీల్లో విద్యాసంవత్సర ప్రారంభ నెల అయిన ఆగస్టులో 3,13,138 విద్యార్థి వీసాలను జారీ చేసింది. ఇది 2024 ఆగస్టుతో పోలిస్తే 19.1శాతం తగ్గినట్లు వెల్లడించింది. గతేడాది అమెరికాకు వెళ్లిన విద్యార్థుల్లో భారతీయ విద్యార్థులు అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది కన్నా 44.5శాతం తక్కువ విద్యార్థి వీసాలు జారీ అయ్యాయి. అదే సమయంలో చైనా విద్యార్థులకు 84,647 వీసాలను జారీ చేసింది. ఇది భారతీయ విద్యార్థులకు జారీ చేసిన వీసా సంఖ్య కన్నా రెట్టింపు కంటే ఎక్కుగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అయితే ఈనివేదిక అమెరికాలో విధ్యనభ్యసిస్తున్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను ప్రతిబింబించదు. వీరిలో చాలా మది గతంలో జారీ చేసిన వీసాలపైనే నివసిస్తున్నారు. తాజా గణాంకాలు అనేక ముస్లిం దేశాల నుండి విద్యార్థి వీసాలలో గణనీయ మైన తగ్గుదల నమోదైనట్లు నివేదిక తెలిపింది. ఇరాన్ నుండి ప్రవేశాలు 86శాతం తగ్గాయి.

## భారత్‌తో యుద్ధ ప్రమాదం తొలగిపోలేదు

లాహోర్: ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు.పాక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు.ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. 'భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. పూర్తి సన్నద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్ ఎన్నికల్లె కలసికట్టుగా కృషి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

ముంబై:2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.

ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు.

ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోదని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు.

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు.

# పాక్ నయవంచక విధానాలు !

ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు.

అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది.

# తిరుపతిలో ప్రారంభమైన జాతీయ స్థాయి సహకార వర్క్ షాప్



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,అక్టోబర్ 08:**

భారత ప్రభుత్వం సహకార మంత్రిత్వ శాఖ (Ministry of Cooperation - MoC) ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖతో కలిసి, "సహకార రంగం అభివృద్ధి %-% డిజిటలైజేషన్, గ్రైన్ స్టోరేజ్, %వీ-గాూజూ% విస్తరణ మరియు కోఆపరేటివ్ బ్యాంకింగ్ బలపరిచే దిశగా" అనే అంశంపై జాతీయ స్థాయి రెండు రోజుల వర్క్ షాప్ బుధవారం ఉదయం తిరుపతి తాజ్ హోటల్ లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా రెండు రోజుల సదస్సును రాష్ట్ర సహకార కమీషనర్ మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎ. బాబు, భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ కార్యదర్శి డా. శ్రీ అశీష్ కుమార్ భూటాని, అదనపు కార్యదర్శులు పంకజ్ కుమార్ బన్సాల్, రవీంద్ర కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు ఆనంద్ కుమార్ ఝా, రమణ్ కుమార్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం వారికి పుష్పగుచ్చాలను అందించి శ్రీవారి ప్రతిమలను కానుకగా సమర్పించారు. సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వారు పరిశీలించారు.

ఈ సందర్భంగా భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ కార్యదర్శి డా. అశీష్ కుమార్ భూటాని, ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహిస్తున్న శ్రేణిలో నేడు ఐదవ వర్క్‌షాప్ ను తిరుపతి పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలను క్రమం తప్పకుండా, నిరంతరం నిర్వహిస్తున్నామని, ఇది మన అందరి విజయానికి నిదర్శనమన్నారు. ఈ పవిత్ర నగరమైన తిరుపతికి మీ అందరినీ సాదరంగా స్వాగతిస్తున్నానన్నారు. ఈ నగరాన్ని ఎన్నుకోవడంలో ఎంతో ఆలోచన, ప్రణాళిక ఉందని మీలో కొంతమంది ఇక్కడి చారిత్రక ప్రదేశాలు మరియు ఆలయాలను సందర్శించాలని నేను ఆశిస్తున్నానన్నారు. గత సదస్సులో చెప్పినట్లుగా, ఈ సమావేశాలను ఒక కొత్త దిశలో తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈసారి తాము నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ యొక్క ప్రధాన కార్యాచరణలను చర్చించనున్నామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న రాష్ట్రాలు తమ ప్రెజెంటేషన్ లు ఇవ్వనున్నాయని, మరికొన్ని సంస్థలు ఆన్లైన్ ద్వారా పాల్గొనబోతున్నాయని అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవానికి సంబంధించిన ఈ సంవత్సరం ముగింపు దశలో ఉన్నామని, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రాల సహకారంతో ఇవి విజయవంతంగా నిర్వహించబడ్డాయని, ఏ రాష్ట్రంలో ఏమి జరిగింది, ఇంకా ఏమి చేయాల్సి ఉందీ అన్న దానిపై సమీక్ష ఉంటుందన్నారు. ఇందులో బెంచ్‌మార్కింగ్, నేర్చుకున్న పాఠాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరుగుతుందన్నారు.

సహకార బ్యాంకింగ్ రంగంలో రాష్ట్రాల నుండి మరింత లోతైన ఆలోచనలు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై ప్రత్యేక సెషన్ ఉంటుందన్నారు. మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు తీసుకున్న చర్యలు మరియు రాష్ట్రాలతో కలిసి తీసుకోవాల్సిన చర్యలను ఇందులో చర్చిస్తామన్నారు. ఇటీవల జూలైలో ప్రారంభించిన జాతీయ సహకార విధానం గురించి కూడా మాట్లాడతామని, మేము ఇప్పటికే రాష్ట్రాలకు లేఖలు రాసామన్నారు. గత మిస్సోరీలో జరిగిన సహకార మంత్రుల సమావేశంలో చర్చించిన విషయాలను మరియు విధానాలపై అమలు స్థితిని కూడా సమీక్షిస్తామన్నారు. కొత్త రంగాల్లో తాము చేస్తున్న ప్రయత్నాలపై కూడా చర్చ జరుగుతుందన్నారు. సహకార టాక్సీలు, ఇన్సూరెన్స్ రంగం మొదలైన వాటిలో రాష్ట్రాల భాగస్వామ్యం ఎలా ఉండాలో పరిశీలించడం జరుగుతుందన్నారు. త్రిభువన్ శేఖర్ విశ్వవిద్యాలయం ప్రారంభమై సెప్టెంబర్ 1 నుంచి తరగతులు మొదలయ్యాయని, రాష్ట్రాలలో సహకార విద్యా వ్యవస్థను ఎలా అనుసంధానించాలో, పాఠశాలలు ఎలా స్థాపించాలో ఈ విషయాలపై చర్చించనున్నామన్నారు. పాలు మరియు డైరీ రంగంలో కొన్ని రాష్ట్రాలు అమూల్ మోడల్‌ను అనుసరిస్తూ మంచి కార్యక్రమాలు చేపట్టాయని, వాటిని ప్రెజెంటేషన్ల రూపంలో చూడడం జరుగుతుందని, కేంద్రం కంటే రాష్ట్రాల గొంతుకను ఎక్కువగా వినాలన్నదే ఈ వర్క్‌షాప్ ఉద్దేశమన్నారు. ఇటీవల మంత్రుల బృందం బనస్కాంతాలో రెండు రోజులు గడిపి అక్కడి డైరీ రంగ అభివృద్ధిని ప్రత్యక్షంగా చూడడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ అద్భుతమైన కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిని ఎలా అనుకరించాలో కూడా చర్చిస్తామన్నారు. ఈ వర్క్‌షాప్ అనంతరం మీ అందరికీ ఒక డాక్యుమెంట్ పంపిస్తామన్నారు. ఇందులో వచ్చే మూడు నెలల కార్యాచరణకు మార్గదర్శకంగా ముఖ్యమైన అంశాలు ఉంటాయన్నారు.

రాష్ట్ర సహకార కమీషనర్ మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎ. బాబు ఇ.ఏ.ఎస్.వారి మాట్లాడుతూ.... 2021లో భారత ప్రభుత్వం సహకార మంత్రిత్వశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా సహకార రంగం విస్తరించిందన్నారు. ఇది సహకార ఉద్యమాన్ని బలపరిచే పరిపాలనా, చట్టపర, విధానపరమైన ప్రత్యేక వ్యవస్థను అందించిందని, "సహకార్ సే సమృద్ధి" ు సహకారాల ద్వారా అభ్యున్నతి అనే దృష్టితో భారత ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ స్థాయి సంఘాల నుండి అగ్రశ్రేణి సంస్థల వరకు ప్రతి సహకారం ఒకే గొడుగు క్రిందకు వచ్చి, అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా ప్రకటించిన జాతీయ సహకార విధాన స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందన్నారు. సహకారాల పుట్టుక వెనుక ఉన్న భావన చాలా సులభమైనదైనా ఇది చాలా శక్తివంతమైనదని, సంఘాల సామూహిక అవసరాలను కలసి తీర్చుకోవడం, వ్యక్తులందరూ ఒకరినొకరు గుర్తించి, పరస్పర సహకారంతో సాధించలేనిదాన్ని సాధించగలగడం సహకారం యొక్క మూలసారం అన్నారు. అయితే కాలక్రమంలో, గ్లోబలైజేషన్ మరియు సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా మలుచుకోలేక, అనేక సహకార సంస్థలు తమ ప్రాముఖ్యత కోల్పోయాయన్నారు. ఉదాహరణకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (%గాూజూ%) సంవత్సరాలుగా పాత విధానాలే కొనసాగిస్తూ, పరిమిత వనరులతో, సభ్యులను ఆకర్షించలేక కష్టంగా నిలబడిందని, సాంకేతికతను పరిష్కారంగా భావించినా, అప్పటి ప్రయత్నాలు అసంపూర్ణంగా మిగిలిపోయాయి లేదా విస్తృత స్థాయిలో అమలు కాలేకపోయాయన్నారు. అయితే, ఇటీవల కేంద్ర ప్రభుత్వ పునరుద్ధరించిన బడ్జెట్ మద్దతు పై దృష్టి సహకార రంగానికి నూతన ఉత్సాహాన్ని తెచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 2021 %గాూజూ%లు ఇప్పుడు %వగాూజూ% లుగా మారి, %గాూజూ% కంప్యూటరైజేషన్ ప్రాజెక్టు కింద డిజిటల్ పద్ధతిలో రియల్ టైమ్ లావాదేవీలు నిర్వహిస్తున్నాయన్నారు. %గాూజూ%లు ఇప్పుడు పెట్రోల్ బంక్‌లు వంటి కొత్త రంగాల్లోకి అడుగుపెడుతున్నాయని, దాదాపు 90% %గాూజూ%లు %జూజ%లుగా నమోదు అయ్యాయన్నారు. గ్రెయిన్ స్టోరేజ్ ప్రాజెక్ట్ కింద నిర్మిస్తున్న గోదాములు గ్రామీణ నిల్వ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నాయన్నారు.

సహకార సంస్థలు ఇకపై కేవలం రైతుల రుణ అవసరాలను మాత్రమే తీర్చడం కాదని, అవి ఆరోగ్య సేవలు (జన ఔషధి కేంద్రాలు), ఆహార ప్రాసెసింగ్, డ్రోన్ ఆధారిత ఎరువుల పంపిణీ మరియు ఇతర నూతన రంగాల్లోకి విస్తరిస్తున్నాయన్నారు. ఈ మార్పు కేవలం సాంకేతికం లేదా సంస్థాగతం మాత్రమే కాదని, ఇది మానవ స్పర్శతో కూడినదన్నారు. సహకార సంస్థలు మరియు రైతుల మధ్య బంధాన్ని మరింత బలపరుస్తుందని, ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధిని అందిస్తుందన్నారు. ఈ వర్క్‌షాప్ లో మనం ఈ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, చర్చించడానికి ఇక్కడ చేరామన్నారు. సహకార ఉద్యమం చేసిన ఈ ప్రయాణంపై గర్వపడుతూ, భవిష్యత్తులో కూడా సహకారాలు నిరంతరం అభివృద్ధి చెందుతూ, గ్రామీణ సమగ్ర అభివృద్ధికి శక్తిగా నిలవాలన్న మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దామన్నారు.

ఈ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల సహకార సంఘాల కార్యదర్శులు, రిజిస్ట్రార్లు, సహకార మంత్రిత్వశాఖ, నాబార్డ్, ఎన్‌సీడీసీ మరియు ఇతర అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, అడిషనల్ రిజిస్ట్రార్లు ఎన్.వి.ఆర్.ఆనందబాబు,గౌరీ శంకర్, జాయింట్ రిజిస్ట్రార్ లు శ్రీలక్ష్మి, చిత్తూరు,తిరుపతి డి.సి.ఓ లు లక్ష్మీ,నాగవర్ధన,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అందుబాటులో టిటిడి 2026 డైరీలు, క్యాలెండర్లు

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 08.**



శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆఫ్ లైన్ లో ఎంపిక చేసిన ప్రాంతాలలోనూ, టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో భక్తులకు విక్రయిస్తోంది. 2026 సంవత్సరానికి సంబంధించి 12- పేజీలు, 6- పేజీలు, టేబుల్-టాప్-క్యాలెండర్‌లు, డీలెక్స్ డైరీలు, చిన్న డైరీలను, శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి పెద్దసైజు, శ్రీవారి, శ్రీపద్మావతి అమ్మవారు ఇరువురు ఉన్న కేలండర్లను టిటిడి అందుబాటులో ఉంచింది. ముఖ్యంగా తిరుమల, తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం ఎదురుగా సేల్స్ సెంటర్, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం సమీపంలోని ధ్యానమందిరం, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల్లోనూ, తిరుచానూరులో ఉన్న టిటిడి పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయి. అంతేకాక విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్ లోని హిమయత్ నగర్ లోని ఎస్వీ ఆలయం, జూబ్లీహిల్స్ లోని ఎస్వీ ఆలయం, బెంగళూరు, న్యూఢిల్లీ, ముంబై, వేలూరులతో పాటు రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని కళ్యాణమండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్‌లు, డైరీలను భక్తులకు అందుబాటులో ఉంచింది. టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వారి ఇంటి వద్దే టిటిడి డైరీలు, క్యాలండర్లను పొందే సౌలభ్యం గతంలో లాగానే ఉంది. టిటిడి క్యాలెండర్ లు, డైరీలను టిటిడి వెబ్ సైట్ ద్వారా (%www.tirumala.org, ttdevasthanams.ap.gov.in%) ఆన్ లైన్ లో పొందవచ్చు.

# కృష్ణదొడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభం



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 8**

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలం గుండ్రేవుల గ్రామ సమీపంలో ఉన్న తుంగభద్ర నది తీరాన గల కృష్ణ దొడ్డి ఎత్తిపోతల పథకాన్ని కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, సీనియర్ నాయకులు పోలకల్ అమర్నాథ్ తో కలిసి తుంగభద్ర నదికి జల హారతి ఇచ్చి మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట వేశామని,ఈ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రతి పంట సస్యశ్యామలంగా పండుతుందని అన్నారు. కృష్ణదొడ్డి ఎత్తిపోతల పథకం కింద ఉన్న ప్రతి ఎకరంకు నీరందిస్తామని, రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని తెలిపారు. కృష్ణ దొడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా పోలకల్, ముడుమాల, ఇనగండ్ల, కొత్తకోట, కొండాపురం, గ్రామాలలోని 4874 ఎకరాలకు రైతులకు లబ్ధి చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, తహసిల్దార్ వెంకటలక్ష్మి,మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, సీనియర్ నాయకులు అమర్నాథ్, , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శైలేశ్వర్, ఎంపిటిసి ఈరన్న గౌడ్, ధనుంజయ, ఏసన్న, ఎల్ ఎల్ సి చైర్మన్ రంగన్న, మహేష్, రాముడు, భీమన్న, నాగరాజు, ఇరిగేషన్ ఎ. ఈ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయండి- ఎమ్మెల్యే కోట్ల



**బేతంచర్ల: ఉత్తేజిత ప్రతినిధి:**

బేతంచర్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలోబుధవారం కూటమి నాయకులు,కార్యకర్తలు,బూత్,క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జీలతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,హాజరై వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను తమవిగా తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలి. ప్రతి ఇంటికి కూటమి పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు చేర్చే దిశగా కృషి చేయాలి అని అన్నారు. అలాగే ఈ నెల16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,ప్రసన్న లక్ష్మి,పోలూరు రాఘవరెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, జనసేన నాయకులు చల్ల మద్దిలేటి స్వామి,శ్రీ కంటి మధు,బిజెపి నాయకులు నాగ మోహన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో నిలదీతల పర్వం ...!



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 8**

అధికారులందరూ ప్రజా సమస్యల పరిష్కరించి మండల అభివృద్ధికి తోడ్పడాలని సి.బెళగల్ ఎంపీపీ బొంతల మున్నెప్ప అన్నారు. బుధవారం ఎంపీపీ బొంతల మున్నెప్ప అధ్యక్షతన ఎంపీడీఓ రాణెమ్మ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాణెమ్మ గత మూడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎ.ఓ మల్లేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈ. ఈ మోహన్, పంచాయతీరాజ్ ఎ.ఈ మండలంలో మూడు నెలల కాలంలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు.

**ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి: ప్రిన్సిపాల్ చింతలయ్య**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో సి.బెళగల్ మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మించాలని ప్రిన్సిపాల్ చింతలయ్య, ఎంపీడీఓ రాణెమ్మ, ఎంపీపీ బొంతల మున్నెప్ప ను కోరారు.

**ఆర్ అండ్ బి, ఇరిగేషన్, ఆర్టీసీ అధికారులను నిలదీత :**

సి.బెళగల్ మండలంలో పోలకల్ గ్రామం నుండి కంబదహాల్ వరకు, సి.బెళగల్ నుండి చింతమానుపల్లె మీదుగా తిమ్మందొడ్డి వరకు ప్రధాన రహదారి నిర్మించాలని సభ్యులు రోడ్లు భవనాల శాఖ ఏ.ఈ ఫైబి నిలదీశారు. అలాగే సి.బెలగల్ మండల కేంద్రం నుండి కర్నూలుకు, ఎమ్మిగనూరుకు సకాలంలో బస్సు సౌకర్యం కల్పించాలని, బస్సుల రాకపోకలలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ఒకేసారి మూడు నాలుగు బస్సులు రావడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఏపీఎస్ఆర్టీసీ కంట్రోలర్ రాజన్నను సభ్యులు నిలదీశారు. అలాగే కొత్తకోట ఎత్తిపోతల పథకంలో నీరు ఎక్కువగా లీకేజీలవుతున్నాయని, లీకేజ్ లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఏపీఐఎస్డిఎస్ ఏఈ సుమన్ నిలదీశారు. అలాగే సంగాల గ్రామంలో స్మశాన భూమిని కొద్ది రైతులు అక్రమంగా ఆక్రమించుకున్నారని అధికారుల దృష్టికి సర్పంచ్ హనుమంతు తీసుకెళ్లారు. అందుకు డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు స్మశాన వాటిక భూమిని కొలిచి రికార్డుల్లోకి ఎక్కిస్తామని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ రాణెమ్మ మాట్లాడుతూ సభ్యులందరూ విన్నవించిన వినతులను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, మండల అభివృద్ధికి ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు తమ వంతు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈ. ఈ మోహన్, డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు, ఏ. ఓ మల్లేష్ కుమార్, ఎంఈఓ జ్యోతి, ఎపీఎం రమేష్, ఆర్.ఐ తరుణ్, పంచాయతీరాజ్ ఏఈ వెంకట ప్రకాష్, మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలన

**:ఎస్ ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్ పై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 8:**

కలుషిత నీరు తాగి రోగాల భారినపడితే ఎవరు బాద్యులనీ, సమ్మర్ స్టోరేజ్ ను శుభ్రం కూడా చేయలేరా, చేత గాకపోతే తప్పుకోండి, పనిచేసే వారు వస్తారు అంటూ సంబంధిత కాంట్రాక్టరుపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మా పురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పగిడ్యాల మండలం, జూపాడుబంగ్లా మండలం గ్రామాలకు, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టి ఈ రెండు మండలాల ప్రజలకు అంకితం చేస్తే ప్రజలకు మంచినీళ్లు సదుపాయం కల్పించకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ స్టోరేజ్ ట్యాంక్ శుభ్రంగా లేకుండా వాటర్ సరిగా ఫిల్టర్ చేయకుండా పంపిణీ చేస్తే ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. కాంట్రాక్టర్ తో చర్చించి నీటిని సరిగ్గా శుద్ధి చేసి ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడగ జంగం సిరిగిరి సుజాత, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎంపీ వెంట పాల్గొన్నారు.

# దామగట్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 8:**

నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను తెలుగుదేశం నాయకులు ఎంపీటీసీ మాదిరెడ్డి తిప్పారెడ్డి, గ్రామ సర్పంచ్ మాధవరం సుశీలమ్మల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దామగట్ల తెలుగుదేశం నాయకులు మాధవరం రత్నం, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తేజిత దినపత్రిక

# అంచనాలకుమించి రాణించిన ఇన్ఫోసిస్

దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకు మించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది.

అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని



గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు.

కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు.

## పరుగుపెడుతున్న బంగారం ధరలు

బంగారం ధరలు మళ్లీ పరుగుపెడుతున్నాయి. ఆభరణాల వర్తకులు కొనుగోళ్లకు మొగ్గుచూపడం, రూపాయి పతనం చెందడంతో పుత్తడి ధరలు రివ్వున ఎగిశాయి. బంగారం ధరలు మళ్లీ పరుగుపెడుతు న్నాయి. ఆభరణాల వర్తకులు కొనుగోళ్లకు మొగ్గుచూపడం, రూపాయి పతనం చెందడంతో పుత్తడి ధరలు రివ్వున ఎగిశాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ మార్కెట్లో తులం పుత్తడి ధర రూ.500 ఎగబాకి రూ.81,300కి చేరుకున్నది.

దీంతో ఈ ధరలు రెండు నెలల గరిష్ఠ స్థాయిని తాకయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.2,300 ఎగబాకి రూ.94 వేలు పలికింది.

మరోవైపు, దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 318.74 పాయింట్లు ఎగబాకి 77 వేలు అధిగమించి 77,042.82 వద్ద నిలువగా, నిఫ్టీ 98.50 పాయింట్లు అందుకొని 23,311.80 వద్ద నిలిచింది.

## హిండెన్‌బర్గ్ రిసెర్చ్ మూతబడింది..

ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా ముకేశ్ అంబానీని వెనక్కినెట్టి.. అగ్రస్థానంలో నిలబడ్డ గౌతమ్ అదానీ ఒక్కసారిగా కూలబడ్డారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆయనకు చెందిన సంస్థల షేర్లన్నీ భీకర నష్టాల్లోకి జారుకున్నాయి. గంటల వ్యవధిలో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ హరించుకుపోయింది. లక్షల కోట్ల రూపాయల నష్టాలతో అదానీ వ్యక్తిగత సంపద కూడా కనుమరుగైపోయింది. భారతీయ స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయంటూ రెండేండ్ల క్రితం విడుదలైన ఓ సంచలన నివేదికే ఇందుకు కారణం. స్టాక్ మార్కెట్లలో నమోదైన 10 అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ విలువ కేవలం నెల రోజుల్లోనే రూ.19.19 లక్షల కోట్ల నుంచి రూ.7 లక్షల కోట్లకు దిగజారింది. ఇందులో వ్యక్తిగతంగా గౌతమ్ అదానీకే దాదాపు రూ.9 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. దీంతో ఈ రిపోర్టునిచ్చిన హిండెన్‌బర్గ్ పేరు దేశ, విదేశాల్లో మార్మోగిపోయింది. కాగా, హిండెన్‌బర్గ్ మూసివేత.. అదానీ, మోదీ సర్కారుకు క్లీన్‌చిట్‌గా భావించరాదని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అంటున్నది. మరోవైపు ఎందరో వచ్చారు.. ఎందరో పోయారు అంటూ అదానీ వ్యాఖ్యానించింది. అయితే స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ షేర్లు భారీ లాభాలను అందుకోవడం గమనార్హం. హిండెన్‌బర్గ్ రిసెర్చ్‌ను 2017లో నాథన్ అండర్సన్ ప్రారంభించారు. కనెక్టికట్ యూనివర్సిటీలో అంతర్జాతీయ వ్యాపార నిర్వహణ విద్యనభ్యసించిన ఆయన అమెరికాకు రాకముందు జెరూసలేంలో ఉండేవారు. ఓ ఫైనాన్షియల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కన్సల్టింగ్ జాబ్‌ను చేసిన అండర్సన్.. కేవలం 11 మంది ఉద్యోగులతో ఇన్నాళ్లూ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ కార్యకలాపాలను నడిపించడం గమనార్హం. కాగా, అమెరికాలోని లార్డ్స్‌టౌన్ మోటర్స్ కార్ప్, క్లోవర్ హెల్త్, చైనాకు చెందిన కాండీ, కొలంబియా సంస్థ టెక్నోగ్లాస్‌లపై గతంలో హిండెన్‌బర్గ్ రిపోర్టులు పేలాయి. 2023లో ఇకాన్ ఎంటర్‌ప్రైజెస్, బ్లాక్ కంపెనీలనూ షార్ట్ చేసింది. ఇక అదానీ గ్రూప్‌పై విధ్వంసం తెలిసిందే. అయితే అంతకుముందే భారత్‌కు చెందిన ఎరోస్ ఇంటర్నేషనల్ సంస్థపై హిండెన్‌బర్గ్ దాడులు జరిగాయి. టార్గెట్ కంపెనీల అక్రమాలు, అంతర్గత వ్యవహారాలు, లుకలుకల్ని కనిపెట్టి రిపోర్టులను సిద్ధం చేయడమే హిండెన్‌బర్గ్ పని. ఆ తర్వాత తమ భాగస్వాములతో కలిసి అదే సంస్థల్లో షార్ట్ పొజీషన్లు తీసుకుంటుంది. ఆపై సదరు రిపోర్టులను విడుదల చేస్తుంది. దీంతో స్టాక్ మార్కెట్లలో ఆయా కంపెనీల షేర్లు పడిపోగానే లాభాల్ని చేజిక్కించుకుంటుంది. అమెరికా ట్రేడెడ్ బాండ్లు, నాన్ ఇండియన్ ట్రేడెడ్ డెరివేటివ్ సాధనాల ద్వారా అదానీ గ్రూప్ సంస్థల్లో హిండెన్‌బర్గ్‌కు షార్ట్ పొజీషన్లున్నాయి. అదానీపై రిపోర్టుతో షార్ట్ సెల్లింగ్‌కు దిగి హిండెన్‌బర్గ్ బాగానే సంపాదించింది. కాగా, అదానీ గ్రూప్‌లోని వివిధ స్టాక్ మార్కెట్ నమోదిత కంపెనీల రుణం పెద్ద ఎత్తున ఉన్నదని, ఇది మొత్తం గ్రూప్ ఆర్థిక పరిపుష్ఠినే దెబ్బతీయగల దని హిండెన్‌బర్గ్ తమ రిపోర్టులో పేర్కొన్నది. ఈ క్రమంలో హిండెన్‌బర్గ్‌కు సెబీ నోటీసులు ఇవ్వగా, అదానీ అక్రమాల్లో సెబీ చీఫ్ మాధవీపురి బచ్ దంపతుల పాత్ర కూడా ఉందంటూ ఆ సంస్థ సంచలన ఆరోపణలు చేసింది. మరోవైపు అమెరికాలో అదానీపై కేసులు నమోదయ్యాయి. త్వరలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనుండటంతో దీనిపై గట్టిగానే విచారణలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ షట్‌డౌన్ ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. విచారణల భయంతోనే మూసేశారా? అన్న సందేహాలూ తలెత్తుతున్నాయి. మా దర్యాప్తు ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాయి. చివరి కేసును ముగించిన రోజే సంస్థనూ మూసేద్దామని గతంలోనే నిర్ణయించుకున్నాం.

## ఈసారి జీడీపీ 6.4 శాతమే..

భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతంగా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు,






విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.

## రిలయన్స్ లాభం 18,540 కోట్లు.. క్యూ3లో 7.4 శాతం పెరిగిన ప్రాఫిట్

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రిటైల్ వ్యాపారంతోపాటు టెలికం విభాగం అంచనాలకుమించి రాణించడం వల్లనే లాభాల్లో ఈ మాత్రమైన వృద్ధిని సాధించింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.18,540 కోట్లు లేదా ప్రతిషేరుకు రూ.13.70 చొప్పున ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.17,265 కోట్ల లాభం లేదా ప్రతిషేరుకు రూ.12.76తో పోలిస్తే సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.27 లక్షల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు ఎగబాకింది. రూ.3.5 లక్షల కోట్లకు చేరుకున్న రుణాలకోసం సంస్థ అధికంగా చెల్లింపులు జరపడం వల్లనే లాభాలు భారీగా పుంజుకోలేకపోయాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ త్రైమాసికం నాటికి కంపెనీకి రుణాలు రూ.3.36 లక్షల కోట్లు, ఏడాది క్రితం ఇదే త్రైమాసికం నాటికి రూ.3.11 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**జియో లాభంలో 24 శాతం వృద్ధి**

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మరోసారి భారీ లాభాలను ఆర్జించింది. గత త్రైమాసికపు లాభంలో 24 శాతం వృద్ధిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.6,231 కోట్లుగా ఉన్న స్టాండలోన్ నికర లాభం గత త్రైమాసికానికిగాను 24.24 శాతం ఎగబాకి రూ.6,477 కోట్లకు చేరుకున్నది. కంపెనీ ఆదాయం రూ.25,368 కోట్ల నుంచి రూ.29,307 కోట్లకు ఎగబాకింది. డాటా వినిమయం ఊపందుకోవడం, సరాసరిగా డాటాపై వచ్చే ఆదాయం పెరగడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థకు 48.21 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. సరాసరి ఒక్కో కస్టమర్‌పై రూ.200 ఆదాయం సమకూరింది. రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ నికర లాభం 10 శాతం వృద్ధితో రూ.3,458 కోట్లు ఆర్జించింది.



గత త్రైమాసికంలో కొత్తగా 779 స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం రిటైల్ స్టోర్ల సంఖ్య 19,102కి చేరుకున్నాయి. గత త్రైమాసికంలో రికార్డు స్థాయి ఎబిటా మార్జిన్లు ఆర్జించినట్లు, నికర లాభంలో కన్సాలిడేటెడ్ స్థాయికి చేరుకున్నది. డిజిటల్ సర్వీసులు, టెలికం సేవలకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లావడం కలిసొచ్చింది.

## పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్లు, ఆయన సతీమణికి 7 ఏళ్ల జైలు శిక్ష..



అల్ ఖాదిర్ ట్రస్టు భూమి అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలుశిక్ష పడింది. అలాగే ఆయన భార్య బుష్రా బీబీకి 7 ఏళ్లపాటు జైలు శిక్ష విధించింది అక్కడి న్యాయస్థానం. అంతేకాకుండా వీరిద్దరికి వరుసగా పది లక్షలు, ఐదు లక్షల జరిమానాను కూడా విధించింది. ఈ జరిమానాలు చెల్లించకపోతే మరో ఆరు నెలల పాటు అదనంగా జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని చెప్పింది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

అల్ ఖాదిర్ ట్రస్టు భూ అక్రమాస్తుల కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆయన భార్య బుష్రా బీబీని దోషులుగా తేల్చింది పాక్ ట్రిబ్యునల్ కోర్టు. ఈక్రమంలోనే ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఆయన సతీమణికి ఏడు సంవత్సరాల శిక్ష వేసింది. అంతేకాకుండా ఇమ్రాన్ ఖాన్‌కు 10 లక్షల రూపాయల జరిమానాను కూడా విధించింది. బుష్రా బీబీకి 5 లక్షల జరిమానా చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ ఈ జరిమానాలను చెల్లించకపోతే ఇద్దరూ అదనంగా మరో ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రస్తుతం బీబీ బుష్రాను అదుపులోకి కూడా తీసుకున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

లండన్‌లో ఉంటున్న పాక్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్‌కు పంపగా.. ఆ సొమ్మును ఇమ్రాన్ ఖాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని ఆరోపణ వచ్చింది. దీన్నే అల్ ఖాదిర్ ట్రస్టు కేసుగా చెబుతుండగా.. నేషనల్ అకౌంటబులిటీ బ్యూరో 2023లో ఈ కేసు నమోదు చేసింది. అయితే ఇమ్రాన్ ఖాన్ పాకిస్థాన్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో.. ఈ 19 కోట్ల పౌండ్లను జాతీయ ఖజానాలో జమ చేయకుండా, సుప్రీంకోర్టు గతంలో రియాజ్ హుసేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని అందులోంచి కట్టేందుకు అనుమతించారని అభియోగాలు వచ్చాయి.

అయితే ఇందుకు బదులుగా ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీలు నెలకొల్పాలని చూసిన అల్ ఖాదిర్ విశ్వవిద్యాలయానికి హుసేన్ 57 ఎకరాల భూమి బహుమానంగా ఇచ్చినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో గతేడాది డిసెంబర్ 23వ తేదీనే ఇస్లామాబాద్ అకౌంటబులిటీ కోర్టు తీర్పు ఇవ్వాల్సి ఉంది. కానీ పలుకారణాలు వల్ల వాయిదా పడుతూ వచ్చింది.

అయితే ఈరోజు అడియాలా జైల్లో ఏర్పాటు చేసిన కోర్టు గదిలో జడ్జి నాసిర్ జావెద్ రాణా ఈ తీర్పునిచ్చారు. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆయన భార్య బుష్రా బీబీలకు.. వరుసగా 14, 7 ఏళ్ల జైలు శిక్షను విధించారు. అంతేకాకుండా వరుసగా 10, 5 లక్షల రూపాయల జరిమానా వేశారు. వీరిద్దరూ ఈ జరిమానాలు చెల్లించకపోతే అదనంగా మరో ఆరు నెలల పాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా.. రెండేళ్లుగా జైల్లోనే ఉంటున్న ఇమ్రాన్ ఖాన్‌పై అనేక లీగల్ కేసులు నమోదు కాగా.. అవన్నీ రాజకీయ కక్షలతోనే నమోదు చేసినట్లు ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. ఈక్రమంలోనే తోషాకానా, ఇద్దత్ కేసుల్లో గతేడాది నిర్దోషిగా తేలిన ఈయనపై తాజాగా తోషాకా2 కేసు నమోదు అయింది. అలాగే 2024 జనవరి నెలలో ప్రభుత్వ రహస్యాలను బహిర్గతం చేసిన కేసులో పాకిస్థాన్ కోర్టు 10 ఏళ్ల జైలుశిక్ష విధించింది. ప్రస్తుతం 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అయితే పాకిస్థాన్ చట్టం ప్రకారం ఏక కాలంలో అనేక శిక్షలను అనుభవించవచ్చు. అంటే 14 ఏళ్లలోనే ఆయన అన్ని శిక్షలను పూర్తి చేయవచ్చన్నమాట.

## తెలుగు సంతతి యువకుడికి 8 ఏళ్లు జైలు

ఓ యువకుడు అమెరికా అధ్యక్ష భవనంపై భారీ ట్రక్కుతో దాడి చేసిన ఘటన యావత్తు ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది. ప్రపంచంలోనే అత్యంత భద్రత కలిగిన వైట్‌హౌస్ వద్ద ఈ ఘటన జరగడంతో షాకయ్యారు. ఈ ఘటనలో భారత సంతతి మూలాలున్న తెలుగు యువకుడి అరెస్టయ్యాయడు. 20 ఏళ్ల కందుల సాయి వర్షిత్‌ను యూఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు విచారణలో భాగంగా సాయి వర్షిత్ పోలీసులకు అతడు సంచలన విషయాలను వెల్లడించాడు. రెండేళ్ల కిందట అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం వద్ద భారత సంతతికి చెందిన యువకుడు.. ట్రక్కుతో దాడికి యత్నించిన ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు, తెలుగు సంతతికి వ్యక్తి కందుల సాయి వర్షిత్ ను అక్కడి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ కేసులో అమెరికా న్యాయస్థానం తీర్పును వెలువరించింది. నిందితుడు సాయి వర్షిత్‌ను దోషిగా నిర్ధారించి.. అతడికి 8 ఏళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. నాజీ భావజాలంతో విద్వేషాన్ని పెంచుకున్న యువకుడు.. డెమొక్రటిక్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు యత్నించాడని న్యాయమూర్తి డాబ్నీ ఫ్రెడ్రిచ్ వెల్లడించారు. పేర్కొన్నారు.

"ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని నాజీ భావజాలంతో కూలదూయాలనే దురుద్దేశంతో సాయివర్షిత్ ఈ దాడికి ప్రయత్నించాడు.. అవసరమైతే అధ్యక్షుడి ప్రాణాలు కూడా తీయాలని నిర్ణయించుకున్నట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతడికి ఎనిమిదేళ్లు శిక్ష విధించాలని నిర్ణయించాం... అతడి చర్యల కారణంగా ధ్వంసమైన నిర్మాణాల తొలగింపు, పునర్నిర్మాణం ఖర్చులు సహా నేషనల్ పార్క్ సర్వీస్‌కు 4,322 అమెరికా డాలర్ల (సుమారు రూ.3,74,000) నష్టం వాటిల్లింది" అని న్యాయస్థానం అభిప్రాయపడింది.

న్యాయస్థానం వెలువరించిన పత్రాల ప్రకారం.. నిందితుడు సాయి వర్షిత్ 2023 మే 22న మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నుంచి బయలుదేరి.. అదే రోజు సాయంత్రం 5.20 గంటలకు వాషింగ్టన్ డీసీకి చేరుకున్నాడు.. అనంతరం అక్కడ ఓ ట్రక్కును అద్దెకు తీసుకొని రాత్రి 9.35 గంటల సమయంలో శ్వేతసౌధం వద్ద ఫుట్‌పాత్‌పైకి వాహనంతో దూసుకొచ్చాడు. దీంతో భయాందోళనకు గురైన పాదచారులు పరుగులు తీశారు.. ఆ తర్వాత వైట్‌హౌస్ ఉత్తరభాగంలో భద్రత కోసం ఏర్పాటుచేసిన బారికేడ్లను ఢీకొట్టాడు. మళ్లీ ట్రక్కును రివర్స్ చేసి ఢీకొట్టిన అనంతరం వాహనం నుంచి దిగి నాజీ జెండాను పట్టుకొని నినాదాలు చేశాడు. ఈ సమయంలో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు.

ఉద్దేశపూర్వకంగానే దాడిచేశాడని, అధ్యక్షుడు జో బైడెన్‌ను హత్య చేయాలనే లక్ష్యంతో వచ్చాడని అధికారులు పేర్కొన్నారు. ఇందుకోసం అతడు ఆరు నెలలుగా ప్రణాళిక వేసి ఈ ఘటనకు పాల్పడినట్లు తేలింది. మే 4, 2023లో భారీ వాణిజ్య ట్రక్కుల అద్దె కోసం ఎంక్వైరీ చేశాడని చెప్పారు. విచారణలో నిందితుడు సాయి వర్షిత్ దీనిని అంగీకరించినట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. దీంతో అతడ్ని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## నా కొడుకును ఓపెన్ ఏఐ హత్య చేసింది..

### సుచీర్ బాలాజీ తల్లి పూర్ణిమ సంచలన ఆరోపణలు

గతేడాది నవంబరు 26న శాన్‌ఫ్రాన్సిస్కోలోని తన అపార్ట్‌మెంట్‌లో భారత సంతతికి చెందిన టెకీ సుచీర్ బాలాజీ మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే, ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే, ప్రాథమిక విచారణ అనంతరం దీన్ని ఆత్మహత్యగా అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, కుమారుడి మృతిపై అతడి అమ్మ పూర్ణిమరావు న్యాయపోరాటానికి దిగారు.



ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన భారతీయ అమెరికన్ సుచీర్ బాలాజీ అంశం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాజాగా, బాలాజీ తల్లి పూర్ణిమ రావు సంచలన ఆరోపణలు చేశారు. తన కుమారుడ్ని ఓపెన్‌ఏఐ సంస్థ హత్యచేసిందని ఆరోపించారు. ఓపెన్‌ఏఐకి వ్యతిరేకంగా తన కొడుకు వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. వారు ఏమి చేస్తున్నారనేది మొత్తం సమాచారం బాలాజీకి తెలుసని పేర్కొన్నారు. తమ సంస్థ రహస్యాలు బయటపడకుండా ఉండాలనే కారణంతోనే తన కొడుకును చంపేశారని వ్యాఖ్యానించారు. టక్కర్ కార్లసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో పూర్ణిమరావు మాట్లాడుతూ.... ఆమె తన కుమారుడి మరణం, కృత్రిమ మేధకు సంబంధించి పలు అంశాలను వెల్లడించారు. 'నా కొడుకు చనిపోవడానికి ఒక రోజు ముందు పుట్టిన రోజు వేడుకలు చేసుకున్నాడు.. ఒకవేళ అతడు ఆత్మహత్య చేసుకోవాలనుకుంటే జన్మదిన వేడుకలు చేసుకునేవాడా? ఆ ఉద్దేశమే ఉంటే తండ్రి పంపిన పుట్టినరోజు జన్మదిన కానుకలను బాలాజీ చనిపోయే రోజు ఎలా అందుకుంటాడు' అని అనుమానాలు వ్యక్తం చేశారు. "ఓపెన్‌ఏఐకి వ్యతిరేకంగా బాలాజీ వద్ద ఆధారాలు ఉన్నాయి. అందుకే చంపేశారు.. అతడి అపార్టుమెంట్‌లో కొన్ని డాక్యుమెంట్లు కనిపించడం లేదు. చాట్‌జీపీటీ రూపకర్తలు విచారణను ప్రభావితం చేశారు... ఈ విషయం గురించి తెలిసిన వ్యక్తులను తమ అధీనంలో ఉంచుకున్నారు.. అందుకే నిజం చెప్పడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.. లాయర్లు సైతం ఆత్మహత్యగా చెబుతున్నారు.. కేవలం 14 నిమిషాల వ్యవధిలోపే సుచీర్ బాలాజీ మృతిని ఆత్మహత్యగా అధికారులు తేల్చారు" అని పూర్ణిమ వాపోయారు.

ఇదే సమయంలో అధికారులపై కూడా ఆరోపణలు చేశారు. పూర్తి సమాచారం చెప్పడం లేదని, వాళ్లు పారదర్శకంగా వ్యవహరించడం లేదని పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఇంటర్వ్యూ వీడియోను ఎక్స్‌లో పోస్టుచేసిన ఎలాన్ మస్క్.. ఇది తీవ్రమైన ఆందోళన కలిగించేదిగా ఉందని అన్నారు. కాగా, బాలాజీ ఆత్మహత్యపై మస్క్ ముందు నుంచి అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు.

## హెచ్1బీ వీసాలపై చర్చలు..

భారతదేశానికి చెందిన అనేక మంది అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తారు. అక్కడైతే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని.. ఇంటి ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా ఎక్కువ మొత్తంలో బ్యాంకు రుణాలు తీసుకుంటూ స్టూడెంట్ వీసాలపై యూఎస్ వెళ్తుంటారు. అలా వెళ్లిన వారంతా ప్రస్తుతం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మరో మూడు రోజుల్లో.. ఇటీవలే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించబోతుండగా.. యూఎస్‌లో ఆశ్రయం పొందేందుకు దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధం అవుతున్నారు.

ఇటీవలే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. మరో మూడు రోజుల్లో పదవీ బాధ్యతలు స్వీకరించబోతుండగా.. అమెరికాలో ఆశ్రయం కోసం దరఖాస్తులు చేసుకునేందుకు భారతీయ విద్యార్థులు ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యూఎస్‌లో ఉండే ఇమ్మిగ్రేషన్ లాయర్లు, ఏజెంట్లే ఈ విషయాన్ని వెల్లడించారు. గత ఆరు వారాల్లోనే 50కి పైగా మంది భారతీయ విద్యార్థులు యూఎస్‌లో ఆశ్రయం పొందేందుకు ఎలా దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నించినట్లు చెప్పారు. స్టూడెంట్ వీసాలపై అమెరికాకు వెళ్లిన అనేక మంది భారతీయ విద్యార్థులు.. మరికొన్ని రోజుల్లోనే కోర్సులు పూర్తి చేయబోతున్నట్లు తెలుస్తోంది. అలాగే తమకు హెచ్1బీ వీసాలు సలువుగా వచ్చేందుకు పెట్టే ఆప్షనల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను తీసేస్తే.. వీసాలు రాక తిరిగి ఇంటికి వెళ్లిపోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇదే జరిగితే యూఎస్‌లో ఆశ్రయం కోసం దరఖాస్తులు చేసుకోవాలని వారు భావిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే ఆశ్రయం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలంటూ విద్యార్థులు లాయర్లు, ఏజెంట్ల వద్దకు వెళ్తున్నారట. విద్యార్థులు రుణాలు పొంది అమెరికాకు రావడంతో.. మరింత ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. కానీ అమెరికాలో ఆశ్రయం పొందేందుకు విద్యార్థులు అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇమ్మిగ్రేషన్ లాయర్లు చెబుతున్నారు.ఆశ్రయం కోసం దరఖాస్తును పూర్తి చేయాల్సి ఉంటుంద"ని.. ఇదంతా చాలా కష్టమైన పని అంటూ వివరించారు. గుజరాత్ నుంచి అమెరికాకు వెళ్లి చదువుకుంటున్న ఓ 24 విద్యార్థి దీనిపై స్పందిస్తూ.. ట్రంప్ బాధ్యతలు స్వీకరించడం, స్టెమ్ గ్రాడ్యుయేట్‌ల కోసం పొడగించే అవకాశం ఉందని.. దీని వల్ల వీసా వ్యవధి తగ్గే అవకాశాలు కనిపిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

# న్యాయమూర్తులపై పని ఒత్తిడి !

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని



ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం

లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.



# బంగారం ధరలు మరింత ప్రియం

## మళ్లీ పెరిగిన పదిగ్రాములు ధర

హైదరాబాద్:బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. క్రమంగా రోజురోజుకు పెరుగుతూ లక్షన్నరకు చేరువగా పరుగులు తీస్తోంది. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,23,850కి చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,11,500గా ఉంది. వెండి కిలో రూ.1,54,350కి చేరింది. సోమవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,460 ఉండగా.. మంగళవారం మరో రూ.390 పెరిగింది. కిలో వెండి ధర రూ.1,54,200 ఉండగా.. తాజాగా మరో రూ.150 పెరిగి రూ.1,54,350కి చేరింది. అమెరికా షట్‌డౌన్ కొనసాగడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ఈ ఏడాదిలో మరింత తగ్గిస్తుందనే అంచనాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తమ నిధులను బంగారం, వెండిపైకి మళ్లించడం ఈ పరిస్థితికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. వెండి కిలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని ఇటీవల మార్కెట్ పండితులు అంచనా వేసిన సంగతి తెలిసిందే.

## 60కోట్ల మోసం కేసులో విచారణ ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి



ముంబై: ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి.ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.

## దేశం నివ్వెర పోయే ఘటన చీఫ్ జస్టిస్‌పై దాడి అత్యంత హేయం



న్యూఢిల్లీ: దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై మదం తలకెక్కించుకున్న ఓ న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన ఘటన అత్యంత హేయమైన చర్యగా చూడాలి. ఇది మాటలకు అందని ఆందోళనకర ఘటనగా చూడాలి. సుప్రీం కోర్టులో ఓ న్యాయవాది ఎంత మదమెక్కిన వాడు అయితే తప్ప ఇలాంటి ఉన్మాద చర్యకు పాల్పడడు. ఈ ఘటన దేశం యావత్తూ ఆందోళనకు గురిచేసింది. ప్రధాన న్యమూర్తిపైనే దాడికి తెగబడడం క్షమించరాని నేరం. సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకుగొంకూ లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపు దూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించక పోయివుంటే..దాడి జరిగి ఉండేది. ఈ హఠాత్పరిణామం తెలిసిన దేశ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని జస్టిస్ గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపజేసింది. జస్టిస్ గవాయ్ పై దాడి ఉదంతంపై దేశ

వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాల్సిందే. స్టిస్ గవాయ్ పై దాడి సాదాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తున్నారు. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు

పర్యటనకు ఉద్దేశపూర్వకంగా డుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. కర్తవ్య కార్యాచరణెళి వైవిధ్యభరిత భారతావనికి, రాజ్యాంగానికి తిరుగులేని రక్షణ కవచం. జస్టిస్ గవాయ్ చిత్తశుద్ధి, ఆయన ధృడచిత్తం అభినందనీయం. అయితే ఈ దాడికి కారణమైన శక్తులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందే.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు

### ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు



హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకొవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# జగన్ అసమర్థత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి

### వైసిపి పాలనా పాపాలు శాపాలుగా మారాయి

### జగన్ బాధ్యతాయుత విపక్షనేతగా వ్యవహరించాలి

### వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు


**విశాఖపట్నం:** గత ప్రభుత్వం అసమర్ధ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఎపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్టాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.





ఉత్తేజిత దినపత్రిక



## సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..









సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.

ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.


## ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..











పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

## చుండ్రు సమస్య తగ్గట్లేదా..?











చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయిల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.


కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## ఫిట్‌నెస్ మెరుగుపడితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్పెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

## వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..











వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది.

పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి.

ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

## అల్లం టీ రోజూ తాగితే.. ఈ ప్రయోజనాలు మీ సొంతం..!





మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.




# ఐసీసీ టోర్నీల్లో ప్రతిసారి భారత్, పాకిస్థాన్ మ్యాచ్ నిర్వహించొద్దు

**ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు**

**భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌పై ఇంగ్లండ్**

మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ ఐసీసీ టోర్నీలో భారత్ - పాక్ మ్యాచ్ పెట్టడం అవసరమా? అంటూ ప్రశ్నించారు. ఒకప్పుడు క్రికెట్ దౌత్యానికి మార్గంగా ఉండేదని, ఇప్పుడు అందుకు విరుద్ధంగా మారిందన్నారు. ఇరు జట్ల మధ్య పోరు ఉద్రిక్తతలకు దారి తీస్తోందని వ్యాఖ్యానించారు."ప్రతిసారి ఐసీసీ టోర్నీల్లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ అవసరం లేదు. ఈ మ్యాచ్ జరుగుతుంది కాబట్టే ఐసీసీకి భారీగా ఆదాయం వస్తోంది. ప్రస్తుతం 2023-27 బ్రాడ్‌కాస్ట్ హక్కుల విలువ సుమారుగా 3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఐసీసీ బ్యాలెన్స్? షీట్?కు భారత్ - పాక్ మ్యాచ్‌లే కీలకం. కానీ ఇప్పుడైనా ఈ ట్రెండ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టాలి. వచ్చే టోర్నీలోనైనా ప్రతిసారీ ఇరుజట్లను తలపడే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి తగ్గిపోతుంది" అని అన్నారు.ఇక పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్?తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా ఆసియా కప్‌లో ఏసీసీ నిబంధనల ప్రకారం టీమ్‌ఇండియా పోటీలో పాల్గొనాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఐసీసీ షెడ్యూల్‌పై అథర్టెన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ఆసియా కప్?లో భాగంగా వరుసగా భారత్ - పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. మొదటి రెండు మ్యాచ్‌ల్లో వివాదాలు తలెత్తగా ఫైనల్లో పాక్‌ను చిత్తుగా ఓడించిన భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ భారత మహిళల జట్టు పాకిస్థాన్?తో తలపడింది. ఆదివారం జరిగిన మ్యాచ్?లో 88 పరుగుల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించింది. రిచా ఘోష్, హర్లీన్‌లు రాణించడంతో మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్ క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని చుట్టేసింది. టోర్నీలో హర్మన్‌ప్రీత్ జట్టుకు ఇది వరుసగా రెండో విజయం కావడం విశేషం.ఇదిలా ఉండగా భారత మహిళల వన్డేకప్?లో? సంచలనం సృష్టించిన క్రాంతి గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్?, పాక్? మధ్య జరుగుతున్న చర్చలన్నింటినీ తాను పట్టించుకోనని స్పష్టం చేసింది. 'నా విధి బౌలింగ్? చేయడం, నేను నా పని మీద మాత్రమే దృష్టి పెడతాను.' అని మ్యాచ్? తర్వాత జరిగిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు. కాగా మహిళల వన్డే ప్రపంచకప్?లో క్రాంతి గౌడ్? అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని చిత్తుచేసింది.మొదట భారత్ 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ టాప్ స్కోరర్. రిచా ఘోష్ కీలక ఇన్నింగ్స్ అందించింది. జెమీమా, ప్రతీక రావల్ చక్కగా రాణించారు. క్రాంతి గౌడ్, దీప్తి శర్మ విజృంభించడంతో ఛేదనలో పాక్ 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. ఈ పోరులో సిద్రా అమిన్ పోరాటం ఏమాత్రం సరిపోలేదు. ?

# టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యత

**భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు**


**ద్వైపాక్షిక పర్యటనల్లో టెస్టులు, టీ20లు ఎక్కువ**

**వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేదు**

**అందుకే కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పించారు**

దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు





వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడంతోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు.తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లి, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. 'వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు. ద్వైపాక్షిక పర్యటనల్లో ఎక్కువగా టెస్టులు, టీ20లు ఉన్నాయి.ఏడాదికి 5-7 వన్డేలు మాత్రమే ఆడితే.. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీకి కావాల్సిన ప్రాక్టీస్ లభించదు. జట్టులో అతని స్థానంపై స్పష్టత లేకపోవడంతోనే శుభ్‌మన్ గిల్‌ను సారథిగా సిద్ధం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. జట్టు ఆలోచనే ఇది. వ్యక్తిగతంగా రోహిత్ చాలా సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్‌ను గెలిపించాడు. అతని కెప్టెన్సీ గురించి మరో ఆలోచన లేదు. కానీ అతను కూడా ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాడు. ఎందుకంటే మెగా టోర్నీకి ఓ యువ సారథిని సిద్ధం చేయడం కీలకం. సెలెక్షన్ కమిటీ ఇదే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుంది. కోహ్లి, రోహిత్ నిబద్ధత చూపకపోతే.. వచ్చే రెండేళ్లలో మరిన్ని బ్యాడ్ న్యూస్ వినేందుకు సిద్ధంగా ఉండాలి. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగాలంటే కోహ్లి, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీని ఆడాల్సి ఉంటుంది.

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

## వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!

భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు %దీజజ×% జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. "అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు.విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది.గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజజ×% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది.ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్




# సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ పై టీమిండియా కన్ను

**టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు!**

**బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం!**



వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో శుభారంభం చేసిన భారత్.. ఆఖరి పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఏకపక్షంగా సాగిన తొలి టెస్ట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్.. ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు వెస్టిండీస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు వెస్టిండీస్ బౌలర్లను భారత బ్యాటర్లు చితక్కొట్టారు. ఆఖరి టెస్ట్‌లోనూ ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలోని వన్డే సిరీస్‌కు ఎంపికైన ప్రసిధ్ కృష్ణకు గేమ్ టైమ్ ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వాలనుకుంటే బుమ్రా జట్టులో కొనసాగుతాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు సాధించలేకపోయాడు.మరోవైపు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ క్రికెట్ స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉండనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనుంది. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో అక్షర్ పటేల్ బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలి టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. అయితే అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి టెస్ట్‌లో విఫలమైన సాయి సుదర్శన్‌ను తప్పించి దేవదత్ పడిక్కల్‌కు అవకాశం కల్పించే ఛాన్స్ ఉంది. అయితే ఒకే ఇన్నింగ్స్ వైఫల్యానికి సాయి సుదర్శన్‌ను పక్కనపెడుతారా? అంటే అవుననే కచ్చితంగా చెప్పలేం. మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు.



# రోహిత్ శర్మపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు కురిపించాడు. పెద్ద మ్యాచ్‌లు ఎలా గెలవాలో టీమిండియాకు రోహిత్ శర్మ నేర్పించాడని కొనియాడాడు. వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించిన నేపథ్యంలో తన ఫేస్‌బుక్ వేదికగా మాట్లాడిన దినేశ్ కార్తీక్.. రోహిత్ సేవలను కొనియాడాడు. రోహిత్ శర్మ గొప్ప సారథి అని చెప్పుకొచ్చాడు.'రోహిత్ శర్మకు థ్యాంక్స్. మీరు వ్యూహాత్మకంగా చతురత కలిగిన అద్భుతమైన కెప్టెన్. ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. అందరిని కలుపుకుపోయారు. ఆటగాళ్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా సౌకర్యంగా ఉండేలా చేశారు. పెద్ద టోర్నీల్లో అతి ముఖ్యమైన మ్యాచ్‌ల్లో గెలవడానికి ఏమి అవసరమో ప్రస్తుత జట్టుకు నేర్పించావు. కొన్నిసార్లు మేము వెనక్కి తగ్గేవాళ్లం. కానీ నువ్వు మాత్రం మమ్మల్ని ప్రోత్సహించేవాడివి. మరింత ముందుకు సాగి, ప్రత్యర్థిపై ఒత్తిడి తేవాలని, టైటిల్ వదిలేయకూడదని చెప్పేవాడివి.పెద్ద మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా మరింత బాధ్యత తీసుకొని బ్యాటింగ్ చేశావు. మనం ఆడిన చివరి 3 పెద్ద టోర్నీల్లో భారత ఒక మ్యాచ్ మాత్రమే ఓడింది. 2024 టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీలో అజేయంగా ముందుకు సాగాం. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో మాత్రమే ఓడాం. అదే జోరు ఇప్పుడూ కూడా చూస్తున్నాం. ఇటీవల యువ జట్టు ఆసియా కప్ గెలిచింది. ఆ స్ఫూర్తి మీరు అందించినదే. కెప్టెన్‌గా మీరు బాధ్యతలు చేపట్టినప్పటి కంటే జట్టును మెరుగైన స్థానంలో ఉంచారు. అది గొప్ప నాయకుడి లక్షణం.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు. అక్టోబర్ 19 నుంచి టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభం కానుంది. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌ల కోసం భారత్ అక్కడికి వెళ్లనుంది. నవంబర్ 8 వరకు కొనసాగే ఈ పర్యటనలో ముందుగా వన్డేలు.. ఆ తర్వాత టీ20 సిరీస్ జరగనుంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన జట్లను భారత సెలెక్టర్లు ప్రకటించారు.టీమిండియా వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించి శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా, శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కెప్టెన్సీ కోల్పోయినా ఆటగాడిగా రోహిత్ శర్మ జట్టులో చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లి కూడా రీఎంట్రీ ఇచ్చాడు. రవీంద్ర జడేజాపై వేటు వేసిన సెలెక్టర్లు నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించారు. సిరాజ్ వన్డే టీమ్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. బుమ్రాకు రెస్ట్ ఇచ్చారు.







# మహానటిలో ఏఎన్నార్ పాత్ర నా అదృష్టం

నటుడు నాగచైతన్య వెల్లడి'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్‌ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.

# నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

టీజర్ విడుదల చేసిన మేకర్స్ నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భార్గీ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా వీధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.




# ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ

## బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ ప్రకటన

న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఆయన డెడికేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. మరోవైపు నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కి దసరా తర్వాత మరోసారి బ్లాక్‌బస్టర్ హిట్టు ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే 'ది ప్యారడైజ్'లో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు.

# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.



# క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం

## జీవితంలో మరవలేని అనుభూతి: తమన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు.తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు.





Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,